పౌష్టికాహారం అందించడంలో కీలకపాత్ర పోషించాలి: కలెక్టర్



పోషకాహార శాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, డీఎంహెచ్‌వో డా. సౌభాగ్యలక్ష్మి

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పర్ణికరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో సెప్టెంబరు 1 నుంచి 30 వరకు నిర్వహించిన పోషణ్ అభియాన్ రోజువారి షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల వచ్చిందని, ప్రభుత్వాసుపత్రి జీజీహెచ్‌గా అప్‌గ్రేడ్ అయిందని వివరించారు. ప్రతి బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పర్ణికరెడ్డి మాట్లాడుతూ.. గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భిణులు చిరుధాన్యాలు రోజువారి ఆహారంలో చేర్చుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారశాలను కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జయ, డీఎంహెచ్‌వో డా. సౌభాగ్యలక్ష్మి, మార్కెట్ ఛైర్మన్ సదాశివారెడ్డి, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

పంచాయతీ ఓటర్లు 4,03,748



మండల పరిషత్‌లో తుది ఓటరు జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో తదితరులు

నారాయణపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో పేట జిల్లా పంచాయతీ అధికారులు పంచాయతీ ఓటర్లకు సంబంధించిన తుది జాబితాను శనివారం విడుదల చేశారు. ఈ మేరకు సంబంధిత జిల్లా కార్యాలయం, అన్ని పంచాయతీల్లో నోటీసు బోర్డుపై ముసాయిదా జాబితా పొందుపరిచారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రామాణికంగా 2024 ఫిబ్రవరిలో ప్రచురించిన తుది జాబితా ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు ఈనెల 13న ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఇందులో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటర్లను పంచాయతీలోని వార్డుల వారీగా విభజించారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలుంటే ఉన్నట్లయితే ఈ నెల 14 నుంచి 21 వరకు అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి తుది జాబితాను ప్రచురించారు. జిల్లాలోని 280 పంచాయతీలకు సంబంధించి 2,544 వార్డులు ఉండగా మొత్తం 4,03,748 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,98,199, మహిళా ఓటర్లు 2,05,547 మంది ఉండగా ఇతరులు ఇద్దరు ఉన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ఎన్నికల సంఘం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 1 జనవరి 2025 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

జిల్లాలోని పంచాయతీల ఓటర్ల వివరాలు ఇలా..

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
దామరగిద్ద	21,882	22,673	----	44,555
ధన్వాడ	15,5583	15,824	--	31,407
కోస్గి	17,009	17,762	--	34,771
క్రిష్ణ	10,460	11,001	--	21,461
మద్దూరు	27,986	29,121	01	57,108
మాగనూరు	9,574	9909	--	19,483
మక్తల్	21,117	21,730	--	42,847
మరికల్	16,056	16,701	--	32,757
నారాయణపేట	23,380	24,303	01	47,684
నర్వ	13,558	14,257	--	27,815
ఊట్కూరు	21,594	22,266	--	43,860
మొత్తం	1,98,199	2,05,547	02	4,03,748

పెరిగిన మహిళా ఓటర్లు..

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేవలం కొంత మంది మహిళ ఓటర్లు అధికంగా ఉండగా పంచాయతీల ఓటరు తది జాబితాతో మహిళా ఓటర్లు పెద్ద ఎత్తున పెరిగారు. జిల్లాలోని అన్ని మండలాల్లోనూ ప్రదర్శించిన ఓటరు జాబితా ముసాయిదాలో పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉండటం గమనార్హం. అన్ని మండలాలు కలిపి పురుషుల కంటే 7,348 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

లోక్ అదాలత్‌లో 6,002 కేసుల పరిష్కారం



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

నారాయణపేట, న్యూస్‌టుడే: రాజీమార్గమే రాజమార్గమని, రాజీమార్గంతో ఎలాంటి కేసులైన పరిష్కరించుకోవచ్చని జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. సందర్భంగా జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ. ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యమన్నారు. ఇరువురు అవగాహనతో కేసులను రాజీ చేసుకొని సంతోషంగా ఉండాలన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, ఆర్థిక స్థోమత లేని కక్షిదారుల కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తామన్నారు. కోర్టు పరిధిలో 6,002 కేసులను పరిష్కరించారు. మొత్తం కేసుల పరిష్కారానికి గానూ రూ. 9,78,650ల ఆదాయం సమకూరినట్లు జిల్లా జడ్జి తెలిపారు. 12 పోలీస్ స్టేషన్లు, రెండు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయవాదులు తమ వంతు కృషి చేశారన్నారు. రాజీ అయిన వ్యక్తులకు జిల్లా జడ్జి మొక్కను అందించి అభినందించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జకీయ సుల్తాన, డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీనివాస్, పీపీ ఆకుల బాలప్ప, ఏపీపీ సురేశ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులు, యువతే ప్రచార తారలు

యువ క్లబ్‌ల ద్వారా పాలమూరు పర్యాటకంపై దృష్టి ● ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే 1,397 ఏర్పాటు

మహబూబ్‌నగర్ సమీపంలో పిల్లలమర్రికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉంది. ఈ మహా వృక్షం ఊడలు ఎక్కడ మొదలయ్యాయో ఎవరూ కనుక్కోలేకపోయారు. దేశంలోనే ప్రసిద్ధి పొందిన పిల్లలమర్రి గురించి నేటి తరానికి తెలిసింది తక్కువే. ప్రధానంగా విద్యార్థులు, యువతకు పిల్లలమర్రి ప్రాముఖ్యత తెలియదు. మన ప్రాంతంలోనే ఉన్న దీని ప్రాముఖ్యతను తెలుసుకుని భవిష్యత్తు తరాలకు తీసుకెళ్లే బాధ్యతను జిల్లాలోని విద్యార్థులు, యువకులు తీసుకోనున్నారు.



నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమాల్‌లో నిలువురాళ్లు 80 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. 80 వరకు గండశిలలు ఒక్కోటి 14 అడుగుల వరకు ఉంటాయి. వీటి ద్వారా ఆదిమ మానవులు వాతావరణ మార్పులు తెలుసుకునేవారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న నిలువురాళ్ల గురించి స్థానికులకు కూడా పూర్తి స్థాయిలో సమాచారం లేకపోవడం గమనార్హం. ఇప్పుడూ దీని బాధ్యతను అక్కడి విద్యార్థులు, యువత తీసుకోనున్నారు.



ఈనాడు, మహబూబ్‌నగర్: రాష్ట్ర పర్యాటకశాఖ సమన్వయంతో కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న యువ టూరిజం క్లబ్‌లు(వైటీసీ) స్థానిక విద్యార్థులు, యువతను కొత్త ఆలోచనల వైపు నడిపించనున్నాయి. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,397 వైటీసీలను ఏర్పాటు చేశారు. వీటిలో మొత్తం 34,925 మంది విద్యార్థులు, యువకులు భాగస్వామ్యం కానున్నారు. కేవలం మహబూబ్‌నగర్ జిల్లాలోనే 1,317 క్లబ్‌లు ఏర్పాటు చేశారు. మిగతా నాలుగు జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న క్లబ్‌లను పెంచడానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు.

బాధ్యత వీరిదే..: నంద వంశం నుంచి అసఫ్ జాహీ వంశం వరకు 22 ప్రముఖ రాజ వంశాలు ఈ ప్రాంతాన్ని పాలించాయి. హరిహర, శక్తి కేంద్రాలకు పాలమూరు ఎంతో ప్రసిద్ధి. ముస్లింలు పవిత్రంగా భావించుకునే దర్గాలకు కొదవలేదు. కృష్ణా, తుంగభద్ర నదులు ఇక్కడి నుంచే ప్రవహిస్తాయి. నల్లమల ప్రకృతి సౌందర్యం ఇట్టే కట్టిపడేస్తాయి. వనపర్తి, గద్వాల, కొల్లాపూర్, ఆత్మకూరు, గోపాలపేట సంస్థానాలకు గుర్తింపు ఉంది. పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 34 ప్రాంతాలను వారసత్వ, చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రాలను పర్యాటకశాఖ గుర్తించింది. ఈ సంపదను కాపాడటం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఈ యువ టూరిజం క్లబ్‌లు పని చేయనున్నాయి.

ఒక్కో క్లబ్‌లో 25 మంది..: ఈ క్లబ్‌ల ఏర్పాటు ద్వారా స్థానిక విద్యార్థులు, యువతకు పర్యాటక ప్రాముఖ్యతపై పూర్తి స్థాయి అవగాహన కల్పించనున్నారు. మొదటి దశలో క్లబ్‌ల ఏర్పాటు, రెండో దశలో పర్యాటకంపై వివిధ దశల్లో పోటీలు నిర్వహించనున్నారు. మూడో దశలో ఈ క్లబ్‌లు క్షేత్రస్థాయికి వెళ్లి సంస్కృతి, సంప్రదాయాలకు పర్యాటక రంగాలు ఎలా ఉపయోగపడతాయి? వీటి పరిరక్షణ ఎలా చేయాలి? వంటి వాటిపై దృష్టి పెడతారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల స్థాయిలో ఒక్కో క్లబ్‌ను 25 మందితో ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి క్లబ్‌కు అందులోని విద్యార్థియే నాయకుడిగా, ఆ విద్యాలయంలో పనిచేసే ఉపాధ్యాయుడు సమన్వయకర్తగా వ్యవహరించనున్నారు. దీనిపై మహబూబ్‌నగర్ పర్యాటకశాఖ అధికారి వెంకటేశ్వర్లు 'ఈనాడు'తో మాట్లాడుతూ ఈ క్లబ్‌ల ఏర్పాటుతో పాలమూరు పర్యాటకానికి మరింత గుర్తింపు రావడంతోపాటు విద్యార్థులు, యువతకు వారసత్వ సంపదపై అవగాహన కలుగుతుందన్నారు.

జిల్లా	టూరిజం క్లబ్‌లు	విద్యార్థులు, యువత
మహబూబ్‌నగర్	1,317	32,925
నాగర్‌కర్నూల్	37	925
జోగులాంబ గద్వాల	12	300
నారాయణపేట	19	475
వనపర్తి	12	300

ఔషధాల కొరత..

రోగులకు వెత



ప్రభుత్వం నుంచి ఆసుపత్రులకు నిలిచిన సరఫరా

న్యూస్‌టుడే, పాలమూరు : మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఔషధాల కొరత తీవ్రమైంది. ప్రభుత్వం సకాలంలో సరఫరా చేయకపోవడంతో ఆసుపత్రి వర్గాలు బయట కొనుగోలు చేయాల్సి వస్తోంది. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఓపీ సేవల కోసం నిత్యం ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి 2వేలకు పైగా రోగులు వస్తున్నారు. 650 పడకలున్న ఈ ఆసుపత్రిలోని వార్డులన్నీ రోగులతో కిక్కిరిసిపోయాయి. అవసరం మేరకు ఔషధాలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.



అత్యవసర విభాగంలో వైద్యసేవలు పొందుతున్న రోగులు

మూడు రోజులకే మందులు.. : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు వైద్యులు పరీక్ష చేసిన తర్వాత ఐదు రోజులకు సరిపడా మందులు ఇచ్చేవారు. ఇప్పుడు మూడు రోజుల మందులతోనే సరిపెడుతున్నారు. జనరల్ ఆసుపత్రికి ప్రభుత్వం నుంచి ప్రధానమైన ఔషధాలు కూడా సరఫరా కావడం లేదు. మధుమేహం, వాంతులు, గ్యాస్, మూర్ఛ, మత్తుమందులు, పలు రకాల స్టెరాయిడ్స్, విషం విరుగుడు, నొప్పి నివారణ మందులు, కాల్షియం, మల్టీ విటమిన్ మాత్రలు, గర్భిణులకు అవసరమైన ఔషధాలు, డ్రెస్సింగ్ వాడాల్సిన వస్తువులు, యాంటిబయాటిక్స్, ప్రయోగశాలలో వాడే రసాయనాలు, రక్త పరీక్షల సొల్యూషన్స్, కిట్ల సరఫరా నిలిచిపోయింది. వాటిని ఆసుపత్రి వర్గాలు బయట కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.

దూరం నుంచి వస్తే.. : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెం గ్రామానికి చెందిన పుష్పమ్మ తన తల్లి యాదమ్మకు జ్వరం వస్తే మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరీక్ష చేశాక వైద్యులు మందులు రాశారు. మందుల కేంద్రం వద్దకు వెళ్తే రెండు రోజులకే జ్వరం మాత్రలు ఇచ్చారు. ఎంతో దూరం నుంచి వస్తే తగినన్ని మందులు కూడా ఇవ్వలేదని వారు తల్లీకూతుళ్లు ఆవేదన వ్యక్తంచేశారు.



తన తల్లికి కొన్నే మందులు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేస్తున్న పుష్పమ్మ

సిరంజీలూ కరవే

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని 30 విభాగాల్లో రోగులకు సిరంజీలతో వైద్యం చేస్తున్నారు. ఇంజక్షన్లు ఇవ్వడానికి, సెలైన్ ఎక్కించడానికి, రక్త పరీక్షలు చేయడానికి, రోగులకు మత్తు మందు ఇవ్వడానికి, రక్త నమునాలు తీసుకోవడానికి సిరంజీలు, సూదులు అవసరం. ప్రభుత్వం నుంచి మూడు నెలల నుంచి సరఫరా లేదు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిత్యం 2,500 సిరంజీలు అవసరం అవుతున్నాయి. రోజూ 25 సిరంజీ పెట్టెలు కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో దానిలో 100 సిరంజీలు ఉంటాయి. బాక్సు ఖరీదు రూ. 240. ఇలా రోజు సిరంజీలను కొనుగోలుకే రూ. 6వేలు ఖర్చు చేస్తున్నారు. మూడు నెలల నుంచి రూ. 5. 40లక్షలు సిరంజీలకు వెచ్చించారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు : ప్రభుత్వం నుంచి ఔషధాల సరఫరా నిలిచింది. తగిన స్థాయిలో ఔషధాలు నిల్వ లేకపోవడంతోనే మూడు రోజులకు సరిపోయేలా అందిస్తున్నాం. మా వద్ద లేని మందులు బయట కొనుగోలు చేసి రోగులకు వైద్య సేవలు చేస్తూ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే ఔషధాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

- డా.సంపత్‌కుమార్ సింగ్,
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మహబూబ్‌నగర్

గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా విజయకుమార్



కోస్గి, న్యూస్‌టుడే: నారాయణపేట జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడిగా కోస్గికి చెందిన వార్ల విజయకుమార్‌ను నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఈ మేరకు నియామక పత్రాన్ని కొడంగల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతిరెడ్డి విజయకుమార్‌కు అందజేశారు. విజయకుమార్ ప్రస్తుతం పీసీసీ సభ్యులుగా కొనసాగుతున్నారు. 1985 నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతుండగా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మండలాధ్యక్షుడిగా, పీఏసీఎస్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పార్టీకి విధేయులుగా ఉంటూ కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. అనంతరం వార్ల విజయకుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను, గ్రంథాలయాలను పట్టించుకోలేదన్నారు. గ్రంథాలయాలను అభివృద్ధి చేసి విద్యార్థులకు, యువతకు మెరుగైన విజ్ఞానాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షుడు తూముభీం రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మధుకర్‌రావు, నాయకులు నరేందర్, బెజ్జురాములు, మాస్టర్ శ్రీనివాస్, భానునాయక్, ఇద్రిస్, బాలేష్, హరి తదితరులు విజయకుమార్‌ను సన్మానించారు.

30న కలెక్టరేట్‌లో కేజీబీవీ ఖాళీలపై కౌన్సెలింగ్

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న ఎస్‌వోలు, సీఆర్టీలు, పీజీసీఆర్టీ, పీఈటీల భర్తీకి 2023లో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులతో భర్తీ చేసేందుకు 1:3 నిష్పత్తిలో ఈ నెల 27న ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ తెలిపారు. 1:1 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో నోటీస్ బోర్డుపై ఉంచినట్లు పేర్కొన్నారు. ఎంపికైనా అభ్యర్థులకు ఈ నెల 30న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

1న డీఈఎల్ఈడీ, డీపీఎస్ఈ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే: డిప్లొమా ఇన్ ఎలిమెంట్రీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఈడీ), డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) 2024-26లో ప్రవేశం పొందిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని డైట్ కళాశాల ప్రిన్సిపల్ మేరాజుల్లా ఖాన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 1న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డైట్ కళాశాలలో ప్రవేశం పొందిన అభ్యర్థులు తమ ధ్రువపత్రాలను పరిశీలించుకోవాలని సూచించారు.

ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించండి



మరికల్ పంచాయతీ కార్మికులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మరికల్ కూడలి, న్యూస్‌టుడే: ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మరికల్ గ్రామ పంచాయతీ తమ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షల్ని నిర్వహించింది. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మూడు లేదా ఆరు నెలలకు సాధ్యం కాకపోతే ఏడాదికోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ విషయంలో పారిశుద్ధ్య సిబ్బంది జాగ్రత్త వహించాలన్నారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యులు సాధారణ, దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపునకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే: పశు వైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణకు టీకాలు వేయడం జరుగుతుందని జిల్లా పశువైద్య సంవర్ధక శాఖ అధికారి డా. ఈశ్వర్ రెడ్డి అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత(గ్రౌండ్) పాఠశాలలో విద్యార్థులకు అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రఖ్యాత శాస్త్రవేత్త లూయిస్ పాస్టర్ రేబిస్ వ్యాధి నిరోధక టీకాను కనుగోనడం జరిగిందని, అతని వర్ధంతి రోజున ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పశువైద్యాధికారి అనిరుధ్ ఆచార్య, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చన్నీళ్ల స్నానం.. ఇంకెంత కాలం

న్యూస్‌టుడే, ధన్వాడ

మరికల్ పట్టణంలో ఇటీవల కేజీబీవీకి కొత్త భవనం నిర్మించారు. దీనికి ముందు సొంత భవనం లేకపోవడంతో సోలార్ పలకలు, ట్యాంకును పట్టణంలోని మండల వనరుల కేంద్రం, బాలికల ఉన్నత పాఠశాలలో నిల్వ ఉంచారు. కొన్ని సోలార్ పలకలు నిల్వ ఉంచిన చోటే ధ్వంసమయ్యాయి. ఇటీవల ట్యాంకును మిగిలిన సోలార్ పలకల్ని నిర్వాహకులు కొత్త భవనంలోకి తరలించారు. నెలలు కావస్తున్న ఇంకా వీటిని వినియోగంలోకి తీసుకురాలేదు. సరఫరా చేసిన కంపెనీ సిబ్బందితోనే బిగించేందుకు యత్నిస్తుండగా వారు ఇప్పుడు అప్పుడు వస్తామంటూ జాప్యం చేస్తున్నారు.



ధన్వాడలో దెబ్బతిన్న సౌర పలక

ఈ చిత్రంలో కనిపిస్తున్న సోలార్ పలకలు ధన్వాడ కస్తూర్బా గాంధీ విద్యాలయం లోనివి. వీటిని సోలార్ దీపాలతో పాటు విద్యార్థినుల స్నానాల కోసం వేడి నీళ్లు అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారు. కారణాలేమిటో తెలియడం లేదు గాని వీటిలో ఒక ఫలకం దెబ్బతింది. మిగతా పలకలు అంతంత మాత్రంగానే పనిచేస్తున్నాయి. దీంతో విద్యార్థినులకు వేడి నీళ్లు అందడం లేదు. నెల రోజులుగా వర్షాలు, చల్లని వాతావరణం నెలకొనడంతో విద్యార్థినులు చన్నీళ్ల స్నానాలకు ఇబ్బందులు పడుతున్నారు.

● జిల్లాలో కొత్త వాటిని కలుపుకుంటే మొత్తం 13 మండలాలు ఉండగా ప్రస్తుతం 11 మండలాల్లో కస్తూర్బాగాంధీ విద్యాలయాలున్నాయి. వీటిలో చదువుకుంటున్న బాలికలకు అన్ని వసతులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం వేడి నీటి సరఫరా కోసం ఐదేళ్ల క్రితం సోలార్ పలకలు, ట్యాంకులను ఏర్పాటు చేసింది. గతంలో కేజీబీవీల్లో రెండు వందల మంది దాకా విద్యార్థినులు ఉండేవారు. దీని అనుగుణంగా ట్యాంకుల్ని ఏర్పాటు చేశారు. అయితే ఆ తర్వాత జిల్లాలోని పలు కేజీబీవీలలో ఇంటర్ విద్యను ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు ఆరు చోట్ల ఇది అమలవుతుండగా దీంతో విద్యార్థినుల సంఖ్య గణనీయంగా పెరిగింది. దీనికి అనుగుణంగా ట్యాంకుల సామర్థ్యం లేకపోవడంతో సోలార్ పలకలు పని చేస్తున్న చోట వేడినీళ్లు కొందరికే దక్కుతున్నాయి.

కొత్త పలకలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

పలకలు ధ్వంసమైన చోట కొత్త పలకలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. అంతే కాకుండా ప్రస్తుతం ఉన్న ట్యాంకుకు అదనంగా మరో ట్యాంకును ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం వర్షాకాలం ముగింపునకు వచ్చింది. శీతాకాలం మొదలవుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వేడి నీటి సరఫరా అవసరమయ్యే చర్యల్ని తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇప్పటికే దొరికనప్పుడు వేడినీళ్లు దొరకనప్పుడు చన్నీళ్లు వాడుతుండటంతో పిల్లలు జలుబు, దగ్గు తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' జీసీడీవో పద్మనళినితో మాట్లాడగా సోలార్ పలకల మరమ్మతుల విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అదనపు ట్యాంకు ఏర్పాటు విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. మరికల్‌లో నిరుపయోగంగా ఉన్న పలకల్ని వెంటనే ఏర్పాటు చేయిస్తామన్నారు.



విజయం సాధించిన ఉమ్మడి జిల్లా జట్టు క్రికెటర్లతో ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్

పాలమూరు క్రికెట్ జట్టు శుభారంభం

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అండర్-19 వన్డే రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు శుభారంభం చేసింది. శనివారం హన్మకొండ మైదానంలో వరంగల్ జట్టుతో జరిగిన తొలి మ్యాచ్‌లో 34 పరుగుల తేడాతో జిల్లా జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన మహబూబ్‌నగర్ జట్టు 34.5 ఓవర్లలో 121 పరుగులకు ఆలౌట్ అయింది. షాదాబ్ అహ్మద్ 38, కనిష్క్ 13, రాంచరణ్ 13, ముఖీత్ 10 పరుగులు చేశారు. అనంతరం వరంగల్ జట్టు లక్ష్య ఛేదనలో చతికిల పడి 29.4 ఓవర్లలో 87 పరుగులకు ఆలౌట్ అయింది. పాలమూరు జట్టు నుంచి ముఖీత్ 3, షాదాబ్ 2, శశాంక్, అంకిత్, కనిష్క్ చెరో వికెట్ తీశారు. విజయం సాధించిన జిల్లా జట్టు క్రికెటర్లను ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్, శిక్షకుడు అబ్దుల్లా అభినందించారు.

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి





సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.



రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

RAMOJI FILM CITY

మరిన్ని వివరాలకు.. www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.



ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న యువతులు, మహిళలు

ఒక్కేసి పువ్వేసి సందమామ!

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మతో నారాయణపేట ఎమ్మెల్యే డా.పర్ణికరెడ్డి, విద్యార్థినులు





బతుకమ్మలతో యువతులు


మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు.. సంప్రదాయ దుస్తులతో ముస్తాబై వచ్చిన విద్యార్థినులు, అధ్యాపకులతో శనివారం మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సందడిగా మారింది. చప్పట్లు కొడుతూ వందలాది గొంతుకలు ఒక్కటై ఆలపించిన బతుకమ్మ పాటలు అందరినీ తన్మయత్వానికి లోనుచేశాయి. కళాశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా సాయి. ముఖ్యఅతిథులుగా మహబూబ్‌నగర్, నారాయణపేట ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, డా.పర్ణికరెడ్డి, రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, పుర అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండగ గొప్పతనాన్ని వివరించారు. ఆధ్యాత్మికత, ప్రకృతి పరిరక్షణే ఈ వేడుక పరమార్థమని అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కొద్దిసేపు సరదాగా బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో మార్కెట్ ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేశ్, కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్, శివ, నవీన్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో యోగా బోధకుల భర్తీకి మౌఖిక పరీక్ష

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆస్పత్రుల్లో యోగా బోధకుల పోస్టుల భర్తీకి ఈ నెల 30న మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రిలోని ఆయుష్ ఆయుర్వేద ఆస్పత్రిలో ఉదయం 10.30 గంటలకు మౌఖిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయుష్ ఉమ్మడి జిల్లాధికారి డా.ఆదిశేషయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్‌లో 15 మంది పురుషులు, 15 మంది మహిళలు, నాగర్‌కర్నూల్‌లో 19 - పు॥, 19 - మ॥, వనపర్తిలో 9 - పు॥, 9 - మ॥, జోగులాంబ గద్వాలలో 9 - పు॥, 9 - మ॥, నారాయణపేట జిల్లాలో 8 మంది పురుషులు, 8 మంది మహిళలు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు పదో తరగతి లేదా ఇంటర్ విద్యార్హతలు, ఆరు నెలల యోగా శిక్షణ పొందిన ధ్రువపత్రం కలిగి ఉన్న 45 ఏళ్లలోపు వారు అర్హులని తెలిపారు. ఆధార్, విద్యార్హత, యోగా ధ్రువపత్రాలతో ఆసుపత్రిలో నివేదించాలని సూచించారు.

కంచే చేను మేస్తే..!

- అక్రమ వసూళ్లతో గాడి తప్పుతున్న పోలీసులు
- ఎవరికి చెప్పుకోలేక బాధితుల అవస్థలు




కందనూలు, న్యూస్‌టుడే : ప్రజలకు రక్షణగా నిలిచి ధన, మాన, ప్రాణ, ఆస్తులను కాపాడాల్సిన రక్షక భటులు కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. అవినీతికి పాల్పడుతూ వ్యక్తిగత విషయాల్లోనూ తలదూరుస్తూ వివాదాస్పదమవుతున్నారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠ దిగజార్చుతున్నారు. బాధితులు పోలీసులను ఆశ్రయించాలంటేనే జంకే పరిస్థితి ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇటీవలి కొన్ని ఘటనలు ఆ శాఖకు తలవంపులు తెచ్చేలా ఉన్నాయి. ఉన్నతాధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టడమే కాకుండా కేసుల నమోదుకు వెనుకాడటం లేదు.



నాగర్‌కర్నూల్ : బిజినేపల్లి ఠాణాలో వివరాలు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ (పాత చిత్రం)

బెదిరింపులకు పాల్పడి..: మే 15న నాగర్‌కర్నూల్ పట్టణంలోని నల్లవెల్లి రోడ్డు పక్కన బిజినేపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి కారులో తన స్నేహితురాలితో కలిసి భోజనం చేస్తుండగా బ్లూకోర్ట్స్ కానిస్టేబుల్ ట్యాబ్‌తో ఫొటో తీశాడు. రూ. 10 వేలు ఇవ్వకపోతే కొత్త చట్టాల ప్రకారం కేసు నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురి చేశాడు. గత్యంతరం లేక బాధితుడు రూ. 2 వేలను కానిస్టేబుల్ స్నేహితుని ఖాతాకు అంతర్జాలం ద్వారా చెల్లించాడు. బిజినేపల్లి ఠాణాలో విధులు నిర్వహించే మరో కానిస్టేబుల్ ఇదే తరహా బెదిరింపులకు పాల్పడటమే కాక ఫొటోను కుటుంబ సభ్యులకు చూపడంతో కుటుంబ కలహాలు నెలకొన్నాయి. విషయం వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులు విచారించి ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు.



బిజినేపల్లి ఠాణాలోని ఓ కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేసిన బాధితుడు

తాత ఫిర్యాదుతో..: బిజినేపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన యువకుడు సురేశ్ అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈనెల 26న గురువారం గ్రామానికి రాగా యువతి తల్లిదండ్రులు యువకుడి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సురేశ్ డయల్ 100కి సమాచారం ఇచ్చారు. బిజినేపల్లి ఠాణాలో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ వచ్చి మీకు సహాయం చేస్తానని సురేశ్ నుంచి రూ. 2 వేలు వసూలు చేశాడు. విషయం తెలుసుకున్న సురేశ్ తాత వెంకటయ్య శుక్రవారం ఠాణాలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఘటనపై ఉన్నతాధికారులు విచారణ నిర్వహిస్తున్నారు.

నేరుగా రంగంలోకి ఉన్నతాధికారులు..

బిజినేపల్లి మండల పరిధిలో జూదం జోరుగా కొనసాగుతోంది. వారంలో రెండు సార్లు జూదం కేసులు నమోదవుతున్నాయి. పోలీసు సిబ్బంది అక్రమ వసూళ్లకు అలవాటు పడి దాడులు చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. నాగర్‌కర్నూల్ డివిజన్ పరిధిలోని డీఎస్పీ, సీఐ రహస్య సమాచారం మేరకు నేరుగా రంగంలోకి దిగి దాడులు చేస్తూ జూదరులను అరెస్టు చేస్తుండటం గమనార్హం.

డయల్ 100ను ఆసరాగా అక్రమ వసూళ్లు

రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా సత్వర న్యాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పిస్తున్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించడానికి బ్లూకోర్ట్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్తున్నారు. ఇరువర్గాల మధ్య చిన్న ఘర్షణ జరిగినా ఓ వర్గానికి చెందిన వారిని బెదిరించి అక్రమ వసూళ్లు చేస్తున్నారు. అలాగే రాత్రి సమయంలో ఒంటరిగా ఉండే జంటల చిత్రాలను తీసి బెదిరింపులకు పాల్పడి వారి వద్ద అందిన కాడికి దండుకుంటున్నారు. గ్రామ, పట్టణ శివారు ప్రాంతాల్లో మద్యం తాగుతున్నట్లు సమాచారం వచ్చినా డబ్బులు వసూలు చేసి వారిని అక్కడి నుంచి తప్పిస్తున్నారు. ఇదే తరహాలో అక్రమ వసూళ్లకు పాల్పడి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెండ్ అయ్యారు.

సమాచారం ఇచ్చిన వారే లక్ష్యం


కల్వకుర్తి డివిజన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. రాత్రి వేళ గుట్టుగా సాగుతుండటంతో గ్రామస్థులు డయల్ 100 ద్వారా సమాచారం ఇస్తున్నారు. సిబ్బంది అక్రమార్కుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తూ ట్రాక్టర్లను విడిచిపెడుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బందిని ప్రశ్నిస్తే గ్రామస్థులపైనే కేసులు నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

సిబ్బంది క్రమశిక్షణారాహిత్యాన్ని ఉపేక్షించబోం. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఆరోపణలు వచ్చిన వెంటనే సిబ్బందిపై విచారణ నిర్వహిస్తున్నాం.

- గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఎస్పీ నాగర్‌కర్నూల్

అర్హులందరికీ రూ.2లక్షల రుణమాఫీ: మంత్రి జూపల్లి



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి, పక్కన డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, న్యూస్‌టుడే : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పథకాలు అమలుచేస్తున్నారని, అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ తప్పక చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం పాన్‌గల్ రైతు వేదికలో విండో మహాజనసభ డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని గుర్తుచేశారు. రుణమాఫీకి అర్హులై ఉండి చిన్న చిన్న పొరపాట్లతో కానీ వారికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పర్యాటక, చారిత్రక ప్రాంతాలను ఉచితంగా సందర్శించి జ్ఞానాన్ని పొందాలని మంత్రి సూచించారు. పాన్‌గల్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ‘తెలంగాణ దర్శిని’ కార్యక్రమం అమలుపై విద్యార్థులకు వివరించారు. డీసీసీబీ ఛైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. సింగిల్ విండోల ద్వారా రైతులకు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి కృషిచేస్తామన్నారు. అనంతరం రెడ్డిసేవాసమితి ఆధ్వర్యంలో ఛైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, డీపీవో సురేష్, ఎంఈవో శ్రీనివాసులు, విండో వైస్ ఛైర్మన్ బాలయ్య, సీఈవో భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి

తిమ్మాజిపేట, న్యూస్‌టుడే : చేపల వేటకు వెళ్లి నీటిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తిమ్మాజిపేటలో చోటు చేసుకుంది. ఎస్సై నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన శేఖర్ (45) శనివారం ఉదయం చేపలు తీసుకొస్తానంటూ గ్రామ సమీపంలోని రాళ్ల చెరువుకు వెళ్లారు. చేపలు పట్టే క్రమంలో కాలుజారి చెరువులో పడిపోయారు. పక్కనే పొలంలో పనులు చేసుకుంటున్న కొందరు గుర్తించి కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు సమాచారమిచ్చారు. అందరూ వెళ్లి చెరువులో శేఖర్‌ను బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



శేఖర్

‘ప్రభుత్వంపై బీసీల్లో అపనమ్మకం’



ధర్నాలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కల్వకుర్తి, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు కావొస్తున్నా బీసీ గణనపై ఊసేలేదని ప్రభుత్వ వైఖరితో బీసీ వర్గాల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయని భారాస నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో బీసీ మహాసభ ధర్నాకు హాజరైన ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు కావొస్తున్న బీసీ వర్గాలు బడుగులుగానే ఉండటానికి కారకులెవరో చెప్పాలన్నారు. 50 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఉద్యమానికి కల్వకుర్తి నుంచే శ్రీకారం చుట్టామన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతు రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. బీసీలు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపు నిచ్చారు.

చికెన్ ధరలు

ఫాంరేటు	125-00
రిటైల్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

మేమున్నాం.. మీకు తోడుగా.. ఉ. 10 గం. నుంచి మ. 1 వరకు

పేట పట్టణం : 9441816587 మక్తల్ గ్రామీణం : 7680923728
ధన్వాడ : 8008573834 దామరగిద్ద : 8008573836

సమస్య: కోస్గి పట్టణంలోని శ్రీనివాస కాలనీలో విద్యుత్తు స్తంభాలు సౌకర్యం ఉన్నా వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం.

- చంద్రయ్య, శ్రీనివాసకాలని, కోస్గి

సమాధానం: శ్రీనివాస కాలనీలో అవసరం ఉన్న చోట వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

- చికిని శశిధర్, పుర కమిషనర్

సమస్య: కోస్గి బస్టాండ్ నుంచి కోస్గి-వికారాబాద్, హైదరాబాద్ రూట్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నా సరిపడా బస్సులు లేవు. బస్సుల సంఖ్య పెంచాలి.

- మన్నె బస్వరాజుయాదవ్, కోస్గి

సమాధానం: కోస్గి బస్సు డిపో పరిధిలో అన్ని ప్రధాన రూట్లలో బస్సులను నడుపుతున్నాం. హైదరాబాద్ రూట్లో ఉన్న డిమాండ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

- వెంకటేశ్, ఆర్టీసీ స్టేషన్ మేనేజర్

సమస్య: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం నుంచి శ్రీరామ కాలనీ సమీపం వరకు వీధిదీపాలు లేక రాత్రి సమయంలో మహిళలు, చిన్నారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

- మహిపాల్‌రెడ్డి, శ్రీరామ కాలనీ, కోస్గి

సమాధానం: శ్రీరామ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

- చికిని శశిధర్, పుర కమిషనర్

– న్యూస్‌టుడే, కోస్గి న్యూటౌన్

తెరపై ఈనాడు

వనయాం: దేవర. వెంకటరమణ : దేవర.

– న్యూస్‌టుడే, కోస్గి గ్రామీణం, మక్తల్ గ్రామీణం

పారిశుద్ధ్య కార్మికులకు కిట్లు అందజేత

పాతబస్టాండ్(నారాయణపేట), న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రతను పాటించాలని పుర కమిషనర్ సునీత



పారిశుద్ధ్య కార్మికులకు కిట్లు అందిస్తున్న పుర కమిషనర్ సునీత

అన్నారు. శనివారం పేట పురపాలిక కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి రోజు కార్మికులు పారిశుద్ధ్య పనులు చేసే సమయంలో రక్షణ కిట్లు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో టీపీవో కిరణ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆర్టీసీలో మరింత మెరుగైన సేవలు

కోస్గి, న్యూస్‌టుడే: ప్రజలకు సరుకుల రవాణాలో ఆర్టీసీ మరింత మెరుగైన సేవలందిస్తుందని, అన్ని బస్టాండ్లలో లాజిస్టిక్ బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని ఏటీఎం ఇసాన్ బిన్ మహమ్మద్, డీఎంఐ రవిమార్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఉద్యోగులు, వ్యాపారులు, రైతులతో పాటు ప్రజలందరికీ ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రతి పట్టణం నుంచి మండలం వరకు అత్యవసర సరుకు రవాణా కొరకు బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. నారాయణపేట, కోస్గి, మద్దూరు, మరికల్, మక్తల్, అప్పక్‌పల్లి, నర్వ, ధన్వాడలో ఏర్పాటు చేసామన్నారు. టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా బుకింగ్ చేసుకుంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో సరుకులు చేరవేసే సదుపాయం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

మద్దూరు, న్యూస్‌టుడే: రేషన్ బియ్యం కొనుగోలు చేసినా అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఆనంద్ హెచ్చరించారు. పట్టణంలోని వివిధ దుకాణాలు, కొనుగోలు కేంద్రాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ బియ్యం కొనుగోలు చేయరాదని, అక్రమాలకు పాల్పడితే తీసుకునే చర్యలపై వ్యాపారులకు వివరించారు. ఎస్సై రాంలాల్, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచండి

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటర్ విద్యా నోడల్ అధికారి సుదర్శన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు. అధ్యాపకులు వెంకట్రాములు, ఎంఏ రషీద్, రవీందర్ రెడ్డి, క్రిష్ణ, ఆర్యా తదితరులు పాల్గొన్నారు.

భవనం పై నుంచి పడి వలస కూలీ మృతి

మద్దూరు, న్యూస్‌టుడే: మండలంలోని దోరేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ (50) మహారాష్ట్రలోని నాసిక్‌లో కూలీ పనులు చేస్తూ భవనం పై నుంచి పడి మరణించిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మండలంలోని దోరేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ మహారాష్ట్రలోని నాసిక్‌లో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నాసిక్‌లో ఓ భవనంలోని ఏడో అంతస్తులో కూలీ పనులు చేస్తూ అదుపు తప్పి కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి ఓ కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శికి గాయాలు

కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల అధికారుల కథనం ప్రకారం.. బల్భద్రాయపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా వీరేశ్ పని చేస్తున్నారు. గ్రామానికి చెందిన పూర్తి వివరాలు సేకరించేందుకు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం మండల కార్యాలయం నుంచి ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణమయ్యారు. గ్రామానికి కొంత దూరంలో ఓ మూలమలుపు వద్ద మరో ద్విచక్రవాహనం పై యువకులు వచ్చి వీరేశ్‌ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో వీరేశ్‌కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

విద్యుత్తు తీగ పడి మహిళకు..

మక్తల్ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగ తెగి ఓ మహిళపై పడి చేతికి గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. కొండదొడ్డి గ్రామానికి చెందిన బోయ రంగమ్మ పంట పొలాల్లో పనులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగ తెగి ఆమె భుజంపై పడింది. ఈ సంఘటనలో ఆమె చేతికి తీవ్ర గాయమై అపస్మారక స్థితిలో పడింది. వెంటనే చికిత్స నిమిత్తం మక్తల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



ధన్వాడ: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు

ధన్వాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద స్థానిక యువత శనివారం భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకుడంటూ పలువురు కొనియాడారు.

మక్తల్ పట్టణం, న్యూస్‌టుడే: భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో అంబేడ్కర్ యువజన సంఘం, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు పథ్వీ, భాస్కర్‌లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్నతనంలోనే విప్లవాన్ని సృష్టించిన గొప్ప నాయకుడు భగత్‌సింగ్ అన్నారు. యువత భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. గోలపల్లి నారాయణ, అంజయ్య, అంజప్ప, రవికుమార్, సౌమ్య, సంధ్య, బాలక్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దాసర్‌దొడ్డి, జక్లేర్ గ్రామాల్లో శనివారం భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నేతలు మాట్లాడుతూ భగత్‌సింగ్ సేవలు కొనియాడారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

దామరగిద్ద, న్యూస్‌టుడే: యువతరానికి భగత్‌సింగ్ ఆదర్శమని సీపీఎం మండల కార్యదర్శి గోపాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బక్క నర్సప్ప అన్నారు. మండల కేంద్రంలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కన్కిరెడ్డి, భీంరెడ్డి, నర్సిములు, మాణిక్యప్ప, జోషి తదితరులు పాల్గొన్నారు.



దామరగిద్ద: భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పాతబస్టాండ్(నారాయణపేట), న్యూస్‌టుడే: భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. పేట పుర పార్కు వద్ద నిర్వహించిన శిబిరంలో 30మంది యువకులు రక్తదానం చేశారు. వీరికి ఎస్సై వెంకటేశ్వర్లు, శిక్షణ ఎస్సై గాయత్రి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ధ్రువపత్రాలు అందజేశారు.

ఊట్కూరు, న్యూస్‌టుడే: మండలంలోని బిజ్వార్ గ్రామంలో శనివారం పీవైఎల్, పీడీఎస్‌యూ, ఏఐకేఎంఎస్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చౌరస్తాలో విగ్రహానికి పీవైఎల్, పీడీఎస్‌యూ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి సలీం, నాయకులు లక్ష్మణ్, బాలకృష్ణ గౌడ్, నర్సిములు, అంజప్ప, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో అంబేడ్కర్ సంఘం, పీడీఎస్‌యూ నాయకులు



బిజ్వార్‌లో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల సామర్థ్యాలను, మేధాశక్తిని పెంపొందించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఎంఈవోలు, పాఠశాల సముదాయ హెచ్ఎంలు, ఎంఎన్‌వోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విజిట్ రిపోర్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల 28న నిర్వహించే విద్యాశాఖ సమావేశానికి సంబంధిత పూర్తి నివేదికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో సోమవారం నుంచి శనివారం వరకు వెనుక బెంచి విద్యార్థులను ముందుకు, ముందున్న వారిని వెనుక కూర్చోబెట్టే విధానం అమలు చేయాలని ఆదేశించారు. శిక్షణ కలెక్టర్ గరీమ నరుల, డీఈవో అబ్దుల్ ఘనీ, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.. : ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పేట అశోక్ నగర్‌లోని యూపీహెచ్‌లో కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..ఈ ఏడాది ప్రపంచ హృదయ దినోత్సవ థీమ్ 'యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్' ప్రజలు తమ గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. డా.నర్సింహరావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం

పాతబస్టాండ్(నారాయణపేట), న్యూస్‌టుడే: ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని బాలికలు కరాటే నేర్చుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పేట మండలం సింగారం చౌరస్తాలోని ద్వారక సెంట్రల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న డ్రాగన్ షోటోఖన్ కరాటే శిక్షణను శనివారం కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నుంచి తమను రక్షించుకునేందుకు కరాటే ఆత్మ రక్షణగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ సలీం, సలాంబీన్ ఉమర్, ధర్మేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నీటి వృథా.. తప్పని వ్యథ

తాగునీరు వృథాగా పోతున్న ఈ చిత్రం మండలంలోని రాంకిష్టాయపల్లి గ్రామంలో శనివారం కనిపించింది. స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వెనుక భాగాన రోడ్డుకు ఏర్పాటు చేసిన రెండు కుళాయిల నుంచి నీరు వృథాగా పోతుంది.



కొన్ని మురుగు కాల్వల్లోకి వెళ్తుండగా మరికొన్ని రోడ్డు పైకి వస్తున్నాయి. నీటి వృథాను అరికట్టేందుకు ఆన్ ఆఫ్ బిరడాలు ఏర్పాటు చేయాలని కోరుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డిని వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి నీటి వృథాను అరికడతామన్నారు.

– న్యూస్‌టుడే, ధన్వాడ

ముళ్ల పొదల్లో విద్యుత్తు నియంత్రిక



పట్టణంలోని గుర్లపల్లి రహదారిలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి రహదారికి పైకి వచ్చాయి. దీంతో అటు వైపు వెళ్లే వృద్ధులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముళ్లపొదలు తొలగించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పుర కమిషనర్ భోగేశ్వర్లును వివరణ కోరగా పరిశీలించి ముళ్లపొదలు తొలగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, మక్తల్ గ్రామీణం

రెండో విడత ఏకరూప దుస్తుల పంపిణీ

కృష్ణా, న్యూస్‌టుడే: కృష్ణా మండల పరిధిలోని కృష్ణా, హిందుపూర్, గుడేబల్లూర్, ముడుమాల్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టించిన ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం బస్వరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టించి ఇచ్చిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది కృష్ణ, మహేందర్, తాహెర్, భారతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



పేట: క్రీడాకారులతో మండల విద్యాధికారి బాలాజీ, పీఈటీలు, విద్యార్థులు

మరికల్ కూడలి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మరికల్ సీఐ రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 68వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగితే క్రీడా కోటా ద్వారా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. ఎస్సై మురళి కబడ్డీ ఆడుతూ క్రీడాకారుల్ని ఉత్సాహపరిచారు. బాల బాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించారు. తహసీల్దారు జమీల్, ఎంపీడీవో కొండన్న, జీహెచ్ఎం నాగరత్నమ్మ, పీడీలు రవికుమార్, వెంకటేశ్, యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, యువజన సంఘం నాయకులు రాజేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు, న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలంలోని నిడ్జింత ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిడ్జింత ఉన్నత పాఠశాలలో శనివారం అండర్ 17 కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలకు ఎంపికైనట్లు క్రీడా ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ కవిత, మాజీ సర్పంచి రాజశేఖర్, పీడీ కతలప్ప, వెంకటప్ప పాల్గొన్నారు

పాతబస్టాండ్(నారాయణపేట), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని మిని స్టేడియంలో అండర్-14 కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీలను మండల విద్యాధికారి బాలాజీ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్సిములు, పీఈటీలు రమణ, అక్తర్ పాష, శ్రీధర్, అజిద్, యాదమ్మ, సవిత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద, న్యూస్‌టుడే: మండలంలోని కాన్‌కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి ఖోఖో క్రీడాపోటీలు శనివారం ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈవో కృష్ణారెడ్డి జీహెచ్ఎం అన్నపూర్ణ, న్నారు. కార్యక్రమంలో పీఈటీలు బాలకృష్ణ, రమణ, బాల్‌రాజ్, వేణుగోపాల్, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

ఊట్కూరు, న్యూస్‌టుడే: పోరాటాల ద్వారానే ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారమవుతాయని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివరాములు అన్నారు. మండలంలోని నిడుగుర్తి, పెద్దజట్రం, పులిమామిడి, అవుసలోనిపల్లి, బిజ్వార్ పాఠశాలలో శనివారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేయాలని, 60శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, కోశాధికారి భీమయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివరాములు

'సత్యశోధన' గోడపత్రిక ఆవిష్కరణ

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే: గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఆధ్వర్యంలో 'బాపూ బాటలో.. సత్య శోధన' పాదయాత్ర గోడపత్రికను శనివారం తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సంతోష్ ఆవిష్కరించారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న గద్వాల కలెక్టర్ సంతోష్ తదితరులు

విశ్రాంత జిల్లా విద్యాధికారి విజయ్‌కుమార్, పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎన్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర అక్టోబరు 2న అలంపూర్‌లోని జోగులాంబ దేవాలయం నుంచి ప్రారంభమై వచ్చే ఏడాది జనవరి 12న అచ్చంపేటలోని ఉమామహేశ్వర దేవాలయం వద్ద ముగించనున్నారు. 100 రోజుల్లో 1000 కిలోమీటర్లు కొనసాగే ఈ యాత్రలో చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని, మద్యం, మత్తు మందు వాడకాన్ని నివారించాలని, స్వదేశీ వైద్యం ఆదరించాలని అవగాహన కల్పించనున్నారు. నాగరాజు, వెంకటేశ్, టీసీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

పాతబస్టాండ్(నారాయణపేట), న్యూస్‌టుడే: జీవో 25లోని నిబంధనలు వెంటనే సవరించాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పుర పార్కు ఎదుట వద్ద జీవో 25కు వ్యతిరేకంగా ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20గా నిర్ణయించాలని గతంలోనే కోరామన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో శివరాములు, బాలాజీ, దేవేందర్, రెడ్డప్ప, గజలప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పుర పార్కు ఎదుట నిరసన నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఒప్పంద, పొరుగుసేవల కార్మికులను క్రమబద్ధీకరించాలి

పాతబస్టాండ్(నారాయణపేట), న్యూస్‌టుడే: ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో పేట పుర పార్కు వద్ద ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడి చేస్తున్నట్లు ఆరోపించారు. జిల్లాలో ఉపాధి సొసైటీ, సిద్ధి లింగేశ్వర స్వామి సొసైటీలో కార్మికులకు రెగ్యులర్‌గా వేతనాలు ఇవ్వకుండా, కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. ఉద్యోగ కార్మికులు కలెక్టర్ కార్యాలయం వెళ్లి కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలు, మహమ్మద్ అలీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మద్దతు తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జోషి, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

మక్తల్ గ్రామీణం, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో రమేశ్, వైద్యులు తిరుపతి అన్నారు. శనివారం కర్ని పీహెచ్‌సీలో గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులు చేసే కార్మికులు నిబంధనలు పాటిస్తూ పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు హబీబ్, శ్రీధర్, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో చరవాణి వాడొద్దు

ధన్వాడ, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో చరవాణి వాడకపోవడమే మంచిదని ఎస్సై రమేశ్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక సాయి సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వినియోగించాల్సి వస్తే చదువుకు ఉపయోగపడే అంశాలనే ఎంచుకొని చూడాలన్నారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం కష్టపడాలన్నారు. కరస్పాండెంట్ నారాయణ, హెచ్ఎం అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 300 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పురపాలిక హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు భరత్ తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

మూత్రశాలల ఏర్పాటుకు వినతి

ధన్వాడ, న్యూస్‌టుడే: స్థానిక బస్టాండ్ పరిసరాలతో పాటు వారాంతపు సంత వద్ద మహిళల కోసం మూత్రశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ధన్వాడ యువకులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. దీంతో పాటు గ్రామంలో నెలకొన్న పలు సమస్యల్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ చర్యలు తీసుకోవాల్సిందిగా విన్నవించారు. వినతి అందజేసిన వారిలో సాక్షరభారత్ రాజు, జడల రాజు, మొల్కమొల్ల బాలకృష్ణ, శంకర్‌గౌడ్ ఉన్నారు.



కేబుల్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడితే చర్యలు


మక్తల్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో మున్సిపాలిటీ అనుమతులు లేకుండా కేబుల్ నిర్వాహకులు తవ్వకాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హెచ్చరించారు. పట్టణంలో కేబుల్ నిర్వాహకులు ఇష్టారీతిగా తవ్వకాలు చేపట్టడంతో మిషన్ భగీరథ పైపులు పగిలిపోతున్నాయని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే కేబుల్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా తవ్వకాలు చేపట్టడం ఏమిటన్నారు. మున్సిపల్ అధికారులతో అనుమతులు తీసుకున్న తర్వాతనే తవ్వకాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు బి.రవికుమార్, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

దసరా నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మక్తల్ పట్టణం, న్యూస్‌టుడే: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం తన కార్యాలయం వద్ద శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద నిర్వహించే దేవీ నవరాత్రి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించి ఆహ్వానపత్రిక అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రతి ఏటా సంప్రదాయ బద్ధంగా 9 రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు, ఊరేగింపు నిర్వహించడం పట్ల అభినందించారు. అలాగే భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్యకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కట్ట సురేశ్‌కుమార్, డి.నరహరి, మన్నాని నాగరాజు, వెంకటేశ్, రాఘవేంద్ర, సుజిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మక్తల్ గ్రామీణం, న్యూస్‌టుడే: నంబర్‌ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నారాయణపేట రహదారిలో వాహనాల తనిఖీ నిర్వహించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి దస్త్రాలు పరిశీలించి నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి, చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామన్నారు. సిబ్బంది శ్రీహరి, మనోహర్‌రెడ్డి, వాహనదారులు పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై, సిబ్బంది

సైబర్ నేరాలపై అవగాహన

మక్తల్ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని శిక్షణ ఎస్సై శివశంకర్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని రాణా వద్ద ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనచోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై మసియోద్దీన్, హెడ్‌కానిస్టేబుల్ లాల్‌సింగ్, నరేశ్, శంకర్‌నాయక్, భాను, చంద్రశేఖర్, రంగారెడ్డి, లక్ష్మీనర్సింహా, రాజేందర్, శేఖర్, దాసరిబాబు, బిగ్‌బాస్ పాల్గొన్నారు.



మక్తల్ రాణాలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న శిక్షణ ఎస్సై శివశంకర్

కృష్ణా, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని జడ్పీ కన్నడ మాధ్యమ పాఠశాలలో శనివారం ఎస్సై ఎస్ఎం నవీద్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం నగదు లావాదేవీలు డిజిటల్ రూపంలో చరవాణి ద్వారా జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు వేసే వలలకు దొరకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. చరవాణికి ఫోన్ చేసి ఏటీఎం కార్డు వెనక ఉన్న నంబర్లు చెప్పాలని లేదా మీ చరవాణికి ఓటీపీ వచ్చింది చెప్పాలని ఫోన్ వస్తే స్పందించరాదని సూచించారు. మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏఎస్సై మన్నన్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.